స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 26 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 17


## కోట గుళ్ళలో నేడే శివ కళ్యాణ మహోత్సవం

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



8 లో



# శంభో శంకరా...!

శివపూజకు వేళాయె

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

ప్రత్యేక పూజలు నిర్వహించనున్న భక్తులు

ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు... నేడు మహా శివరాత్రి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , ఫిబ్రవరి 25, క్షీరసాగర మథనంలో ఉద్భవించిన అమృతాన్ని అందరికి పంచి గరళాన్ని తన గొంతులో దాచుకుని నీలకంఠుడయ్యాడు. లయకారుడైన పరమ శివుడు లింగ రూపంలో ఉద్భవించిన మహా శివరాత్రి వేడుకల కోసం ఉమ్మడి జిల్లా లోని ఆలయాలు ముస్తాబయ్యాయి. భక్తులు రాత్రంతా జాగరణ చేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహా శివరాత్రి... శివం అంటే శుభం . శుభాలను ఇచ్చేవాడు శివుడు. ఆ దేవాది దేవునికి లింగోద్భవ మిగతా 5లో..

## నేడు కోరమీసాల
# కురవి వీరన్న కళ్యాణం





కురవి,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో కురవి మండల కేంద్రంలో కొలువు తీరిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి భక్తులకు కోరిన వరాలు ఇచ్చే కొంగుబంగారంగా కోడెమొక్కులు తీరిస్తే కొడుకులను ఇచ్చే సంతాన ప్రదాతగా ,గండదీపం ఎత్తితే గండాలు బాపి భూతపేత పిశాచాలకు భయంకరుడిగా నిత్యం వేలాది మంది భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వెలసిన మహా పుణ్యక్షేత్రం. కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుండి మొదలుకొని మార్చి నెల 12వరకు జరుగుతాయి. ఈ మాహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసి స్వామివారి యొక్క మిగతా 2లో..

- భక్తులకు కొంగు బంగారం వీరభద్రుడు
- విద్యుత్ కాంతులతో దగదగ్గాయమయం గా వెలుగొందుతున్న ఆలయం
- కల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం
- లక్షలాదిగా తరలి రానున్న భక్త జనం
- భక్తులకు సకల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు
- పోలీస్ నిఘా లో మహజాతర భారీ బందో బస్తు

## ప్రమాదకరంగా ప్రధాన రహదారి

పలుచోట్ల గుంతలు.. పొంచి ఉన్న ప్రమాదం



7 లో

## తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి కవిత

అవినీతి పై సమరం మోగించిన కేజ్రీవాల్ ఓటమికి కారణం కవితే...

రైతులకు సంకెళ్ళు వేసి జైలు కు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ దే

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



5 లో

# నేడు కోరమీసాల కురవి వీరన్న కళ్యాణం

మొదటి పేజీ తరువాయి..

కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి మొక్కులు సమర్పించుకుంటారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ తిలకించేందుకు వేలాది మంది భక్తులు విచ్చేస్తారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తజనం కోసం జిల్లా అధికారులు సకల సౌకర్యాలతో జాతరకు సర్వం సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా దర్శనానికి బార్కెట్లతో క్యూలైన్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేవిదంగా ఏర్పాట్లు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు తూర్పు గోపురం నుండి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గ్రామంలోపలికి ఎటువంటి వాహనాలు అనుమతి లేకుండా బైపాస్ ఎస్సారెస్పీ కాల్వ ద్వారా రాకపోకలు జరిగేటట్లు రహదారిని ఏర్పాటు చేశారు. విచ్చేసిన భక్తజన వైద్య సేవల నిమిత్తం ప్రధాన దేవాలయ వద్ద, కళ్యాణ మహోత్సవం వద్ద, పీహెచ్సీ వద్ద ఒకటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యం అందించనున్నారు. కళ్యాణ మండపం వద్ద వివిఐపి అతిథులు కల్యాణాన్ని తిలకించేందుకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. అలాగే సాధారణ భక్తుల సైతం స్వామివారి కల్యాణాన్ని తెరిపించేందుకు నాగమయ్య మండపం మొత్తం ఇనుపకంచతో విడివిడిగా పలు బ్లాక్ లను ఏర్పాటు చేసి కళ్యాణం తిలకించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. భక్తులు తిలకించేందుకు కళ్యాణ మండపం వద్ద సాంస్కృతిక నాట్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతర పరిసరాలు మొత్తం పరిశుభ్రంగా ఉండేందుకుగాను పారిశుద్ధ సిబ్బందిని జిల్లాలోని వివిధ మండలాలు కామా మున్సిపాలిటీల నుండి అధిక సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలు పేరుకుపోకుండా దుర్గందం వెదజల్లకుండా శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకున్నారు. పోలీసులు జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆలయంలో ప్రధాన ద్వారంవద్ద మండపం వద్ద దర్శనాల వద్ద క్యూ కాంప్లెక్స్ ల వద్ద బందోబస్తుని ఏర్పాటు చేశారు.

### భద్రకాళి సమేత వీరభద్ర స్వామి స్థల పురాణము-క్షేత్ర మహత్యం

జిల్లా కేంద్రంకు 9 కిలోమీటర్ల దూరమున పూర్వపు వరంగల్ జిల్లా కేంద్రంలో 80 కిలోమీటర్ దూరంన రైలు మార్గంలకు 9 కి మీ దూరమున మహబూబాబాద్ -మరిపెడ జాతీయ రహదారి మార్గంలో పెద్ద తటాకములు ఆనుకొని కొరివి మండల కేంద్రమునందు కీ,,శేకం 850 ప్రాంతంలో వెంగి రాజధానిగా చేసుకొని పాలించు చాళుక్యుల సామానుతులైన రాష్ట్ర కుట రాజైన భీమరాజు ఈ కొరివి( కొరివి అనగా గోరింటాకు లేదా ఎరుపు రంగుని అర్థము) నగరమును రాజధానిగా చేసుకుని పాలించుచున్న కాలంలో శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయం నిర్మించినట్లు చారిత్రక ప్రతీతి. తదనంతరం కాకతీయ తొలి స్వతంత్ర రాజైన ఒకటవ బేత రాజు జీర్ణోదరణ భావించినట్లు ఆ తర్వాత రెండవ భేతరాజు ఈ కురివి నగరమున ఆనుకొని ఉన్న పెద్ద తటాకములు త్రవ్వించ్చినట్లు చరిత్ర తెలుపుతున్నది. సకల శక్తి మూర్తి వర ప్రదాత అయిన శ్రీ వీరభద్ర స్వామి వారు పడమటముకుడై దశస్తుడై త్రినేత్రుడై రౌద్ర పరాక్రమములతో వెలసిల్లుతూ దక్షిణ హస్తములలో ఒకటవస్తములో ఒక ఖడ్గమును రెండవ వాస్తములో త్రిశూలం మూడవ హస్తములో పుష్పమును నాలుగో హస్తములో గదను ఐదవ వాస్తవంలో దండము మరియు వామ హస్తమునందు ఒకటవ హస్తములో డమరుకం రెండవ వాస్తములో సర్పము మూడవ హస్తములో విల్లు నాలుగో వాస్తములో బాణము 5వ హస్తములో ముద్రము ధరించి భక్తుల పాలిట కల్పతరువుగా పిలిచిన పలికే దైవంగా వెలుగొందుచున్నాడు.సమస్త మూలైన భూత ప్రేతాపిశాచ గణాలు షాకిని డాకిని కామిని వంటి ప్రమదగణ పిశాచాలు స్వామి వారి ఆధీనంలో ఉంటాయి. రుద్ర గణాలు ఆయనను సేవిస్తాయి. భక్తులకు విపత్తుల సమయంలో దిక్కుతోచని పరిస్థితులలో భక్తులను ఆదుకొనే బోలా మూర్తిగా ఉన్నారు.సమస్త క్షుద్ర గణాలకు వీరభద్రుడు అంటే పరమ భయం స్వామిని తలించిన వారికి సేవించిన వారికి పిశాచ బాధలు సర్వ దోషాలు క్షుద్ర శక్తులు దరి చేరవని ప్రసిద్ధి. శ్రీ స్వామివారి కుడివైపు కొద్ది సమయంలో విజయ గణపతి వెలిసి ఉన్నాడు స్వామి వారి పాదముల కింద నందీశ్వరుడు స్వామివారి వాహనముగా వెలిసి ఉన్నారు. శ్రీ వీరభద్ర స్వామి వారి ఆయుధం పేరు పట్టేశం. శ్రీ స్వామివారి ఎడమవైపు చతుర్బుజ ములు కలిగి శ్రీ భద్రకాళి అమ్మవారు వెలిసి ఉన్నారు శ్రీ భద్రకాళి అమ్మవా రికి కుడివైపు మొదటి అస్తమున త్రిశూలం రెండవ హస్తవములో స్వల్పసిద్ధితో హృదయాన్ని స్పందింపజేసినట్లుగా సదా అభయమిస్తూ వామహస్తములలో మొదటి హస్తములో పద్మము రెండవ హస్తములో భూవిని శాశ్వతముగా





నిలపమని ఆశీర్వదించినట్లు దర్శనమిచ్చుచున్నది. శ్రీ స్వామివారి మండపంలో సమాంతరంగా ఇరువైపుల పరమశివుడు లింగాకారంలో వెలిసి ఉన్నారు మండపంలో దక్షిణ భాగమున సప్తమాతృకలు వెలిసి ఉన్నారు. ఈ ఆలయంలోకు దక్షిణ దిశలో ప్రాకారము బయట భద్రకాళి అమ్మవారు స్వయం వ్యక్తా మూర్తిగా వెలిసి భక్తుల కోరికలను తీర్చి అనేక పూజనందుకుంటున్నారు.

### -స్వామివారి బ్రహ్మోత్సవాల సమయాలు.

కల్యాణనికి ముందురోజు మంగళవారం ఉదయం 9 గంటలకు పసుపు కుంకుమ పూజ సాయంత్రం ఏడు గంటలకు గణపతి పూజ పుణ్యా వచనము పంచగవ్య ప్రాశన కంకణా ధారణము దీక్ష దారణ అంకురారోపణం అఖండ దీపారాధన కలశ స్థాపన అగ్ని ప్రతిష్టాపన దజరోహణం రాత్రి పది గంటలకు బసవ ముద్ద.

కళ్యాణం జరుగు నేడు బుధవారం మహాశివరాత్రి ఉదయం 4 గంటల నుండి స్వామివారి దర్శనము. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం



నాలుగు గంటల వరకు స్వామివారికి పూర్ణాభిషేకము. సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామివారు అలంకరణలతో దర్శనం శివాలయము నందు ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పార్వతి రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం. శ్రీ వీరభద్ర స్వామివారికి సాయంత్రం ఏడు గంటలకు గ్రామ సేవ ఎదురుకోలు రాత్రి 12 గంటల 30 నిమిషాలకు తెల్లవారితే గురువారం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం. 27-02-2025 గురువారం నుండి 28-02-2025 శుక్రవారం వరకు ప్రతినిత్యం ఆరు గంటలకు అభిషేకములు నిత్యాపాసనము బలిహ రణము సాయంత్రం 6 గంటలకు హోమము సేవలు గ్రామ సేవ.01-03-2025 శనివారం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు అభిషేకములు సాయంత్రం 6:30 నిమిషాలకు తిప్పోత్సవం కొరివి పెద్ద చెరువు నందు.03-03-2025 సోమవారం ఉదయం 6 గంటలకు అభిషేకములు నిత్యపాసనం బలిహరణ సాయంత్రం 6 గంటలకు స్వామివారి రథోత్సవం.04-03-2025 మంగళవారం ఉదయం 6 గంటలకు అభిషేకము ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి సాయంత్రం నాలుగు గంటలకు బండ్లు తిరుగుట , పారువేట రాత్రి 10 గంటలకు ధ్వజ అవరోహణ బసవ ముద్ద.ఈ రోజు తెల్లవారుజామున 5 గంటలకు ధోపోత్సవం ఉదయం 8 గంటలకు వసంతోత్సవం ఉదయం 11 గంటలకు కొరివి పెద్ద చెరువు నందు త్రిశూల స్థానం సాయంత్రం ఏడు గంటలకు ఏకాంత సేవ సదస్యం నాగవెల్లి. 06-03-2025 గురువారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకములు సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీ స్వామివారి పవళింపు సేవ.10-03-2025 సోమవారం ఉదయం ఏడు గంటలకు శివాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హోమం ఉదయం 11:30 నిమిషాలకు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం.12-03-2025 బుధవారం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు పూర్ణాభిషేకములు మధ్యాహ్నం 12 గంటల నుండి స్వామివారి అలంకరణ తదుపరి 16 రోజుల పండుగ నిర్వహిస్తారు.

### కురవి వీరన్న కళ్యాణోత్సవానికి భారీ బందోబస్తు
### - మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య

గిరిజన ఆరాధ్య దైవమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ





మహోత్సవ మహాశివరాత్రి కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుప తిరావు ఆధ్వర్యంలో అధిక సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ అంతరాయాలు కలవకుండా కళ్యాణ మహోత్సవానికి చేసే భక్తుల సౌకర్యార్థం మోబాదు నుంచి వచ్చే వాహనాలకు పాత సినిమాలు పక్కన స్థలంలో భారీ పార్కింగ్కు ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నుండి వచ్చే వాహనాల కోసం కొరివి క్రీడా ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరిపెడ సూర్యపేట నేరడ పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల కోసం జాతీయ రహదారి పక్కన ఖాళీ స్థలాలలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ ఖమ్మం మరిపెడ మూడు దారులను మూసివేసి కళ్యాణ మండపం వైపు దేవాలయ ప్రధాన ద్వారం వైపు ఎటువంటి వాహనాలు రాకుండా కాలినడకన సుదూరంలో స్వామివారిని దర్శించుకొని ముక్కులో చెల్లించుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ తోరూర్ డివిజన్లో నుండి అధిక సిబ్బందిని ఏర్పాటు చేసి బందోబస్తు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జాతర మహోత్సవ కార్యక్రమంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు గ్రామస్తులు సహకరించాలని కోరారు.

### జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం
### - కురివి మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దార్ ఉప్పల సునీల్ రెడ్డి



భద్రకాళి సమేత వీరభద్ర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా కొరివి గ్రామ పరిసర ప్రాంతాలు మొత్తం సంత పరిసర ప్రాంతాలు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి చెత్తాచెదారం పెరగకుండా దుర్గంధం వెదజళ్లకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడమే కాకుండా మహబూబాబాద్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల నుండి మండలాల నుండి గ్రామాల నుండి గ్రామపంచాయతీ సూపర్వైజర్ లను కార్యదర్శులను సపాయి సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అన్ని పరిసర ప్రాంతాలను పరివేక్షణ చేస్తూ ట్రాక్టర్ల సహాయంతో చెత్తాచెదారాలను బూరు బయట డంపింగ్ హాల్లో వేసున్నట్లు పేర్కొన్నారు. జాతరకు విచ్చేసే భక్తజనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.

### జాతరకు సర్వం సిద్ధం
### - భక్తులకు సర్వ సౌకర్యాలు ఏర్పాటు
### - ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రావణపు సత్యనారాయణ



గిరిజన ఆరాధ్య దైవంగా కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పిలవబడే శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి ఆశిశ భక్త జనానికి సకల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాన దేవాలయంలో మరియు కళ్యాణ మండపంలో వైర్లెస్ చరవని ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటూ పర్యవేక్షణ ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర మహోత్సవ కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### అధిక బస్సులను నడుపుతాం
### - ఆర్టీసీ డిఎం ఎం.శివప్రసాద్

మహాశివరాత్రి కార్యక్రమానికి విచ్చేసే భక్తజనం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్టాండ్ ను కొరివి గ్రామ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసి జిల్లా కేంద్రం నుండి కొరవికి ప్రత్యేకంగా 20 బస్సులను, మరుపడ కేంద్రం నుండి కొరివికి ఐదు బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు మరికొన్ని అవసరం పడితే తప్పకుండా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులను ప్రత్యేక కమిటీ వేసి గుర్తించాలి

**ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి**

**టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్**

**సిఎం రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం**



మల్హార్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టియూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టుపీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడాతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్ ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను వెంటనే నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



గీసుగొండ ఫిబ్రవరి 25 (సూర్య): అక్కంపేట గ్రామానికి చెందిన బెల్లంపల్లి సారమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన రూ.5 వేలు ఆర్థిక సహాయం బాలకిషోర్ సతీమణి అల్లం స్వప్న దేవి బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి,జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్,కందికొండ రాజకుమార్, తుప్పరి ఉదయ్,పొగాకు బిక్షపతి,దౌడు బాబు, దౌడు సునీల్,దౌడు రాజేష్,బాసాని మధుకర్,ఎంబడి పరమేష్, ఎంబాడీ మహేందర్,తోట కమలాకర్,మర్రి చిన్న ఎల్లయ్య, గాడిదల బొంద్యాలు,గాడిదల మల్లేష్,కంబాల రాజు,కాయిత అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ మనీషా శివకుమార్



గీసుగొండ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య)16వ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లను కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కట్ట మల్లన్న దేవాలయం,కోటిలింగాల దేవాలయంలో నేడు జరిగే మహా శివరాత్రి పర్వదిన వేడుకలలో భాగంగా ఆయా ఆలయాల వద్ద మున్సిపల్,శానిటరీ,ఇంజనీరింగ్ శాఖల పనులను కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్ పెక్టర్ శ్యామ్ సుందర్,మున్సిపల్ జవాన్ రమేష్,కీర్తి నగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెండు కమలాకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించే గొంతుకునే గెలిపించండి

**ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్**



కాటారం, ఫిబ్రవరి 25, మేజర్ సూర్య న్యూస్: ఈ నెల 27నా జరుగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించే వారికీ మాత్రమే ఓటు వేయాలని ఓయూ జేఏసీ నాయకుడు శ్రీకాంత్ యాదవ్ పిలుపునిచ్చారు కాటారం మండలంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ -ఆదిలాబాద్ నిజామాబాద్ - మెదక్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా పట్టాభద్రుల సమస్యపై పోరాడే వారిని నిరుద్యోగ సమస్యలు తెలుసుకొని వారికి అండగా ఉండే వారిని మాత్రమే ఓటు వేయాలని కోరారు నిరంతరం ప్రజలలో ఉండే నాయకునికే ఎన్నుకోవాలని కోరారు ఆర్థిక. వేత్తలను కాకుండా విద్య వేత్తకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.యువత వల్లనే సమాజంలో మార్పు వస్తుందని ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా డా, బాబా సాహెబ్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధన్ని సరైన వ్యక్తికి మాత్రమే వినియోగించలని కోరారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

**కొనుగోలుకు రసీదు తప్పకుండా ఇవ్వాలి**

**మండల వ్యవసాయ అధికారిని శ్రీజ**



మల్హార్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో ఎరువులు, పురుగు మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు చేసిన మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. రైతులకు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని డీలర్లకు సూచించారు. ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పురుగు మందు తీసుకుంటేనే డీలర్లు యూరియాను విక్రయిస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని రైతులకు రసీదు లేకుండా విక్రయాలు చేపట్టవద్దన్నారు. ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీకి మించి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ డీలర్లకు సూచించారు. ప్రతి డీలర్ రైతులకు ఆధార్కార్డు ఆధారిత వేలి ముద్ర ద్వారా ఈ-పోస్ మెషిన్తో మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. అవసరమైన ఎరువులను నిల్వ ఉంచుకోవలాన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పృద్వి, శిరీష అనుష, ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు.



## ఆల్పోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

**మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

కాటారం, ఫిబ్రవరి 25 , మేజర్ సూర్య న్యూస్: ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలోఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య కోరారు.కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రచారం చేసారు. ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ కళాశాల ఏర్పడిందని, భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ అవుతుందని, కళాశాలకు సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలాగా కృషి చేస్తామన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో వూట్కూరి నరేందర్ రెడ్డి కీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిబ్బందిని, బోధనేతర సిబ్బందిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు

**- వరంగల్ 2డిపో మేనేజర్ జ్యోత్స్న**



ములుగు రూరల్, ఫిబ్రవరి 25 ( మేజర్ న్యూస్ సూర్య) : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్ప రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపించనున్నట్లు వరంగల్ 2డిపో మేనేజర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న శివరాత్రి జాగాహారాల కోసం భక్తులు యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలంలోని రామప్ప ఆలయానికి తరలివస్తారని, ఈ నేపథ్యంలో రవాణా సౌకర్యం కల్పించేందుకు గాను హన్మకొండ నుంచి ఉదయం 6.30గంటల నుంచి ప్రతీ గంటకు ఒక బస్సును నడిపించనున్నామన్నారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రం నుంచి కూడా మధ్యాహ్నం 2.30గంటల నుంచి ప్రతీ 15నిమిషాలకు ఒక బస్సు ను నడిపిస్తామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సర్వీసులను సైతం పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు డీఎం వెల్లడించారు. భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# జిల్లాలో సర్వం సిద్ధం





### జిల్లా ఎన్నికల అధికారి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య ): ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం (16) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, (1112) మంది మేల్, (551) మంది ఫిమేల్, మొత్తం (1663) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు.ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రేపు అనగా (26) రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు,డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందించాలి

### డీఎంహెచ్‌వో గోపాల్ రావు




ములుగు రూరల్ , ఫిబ్రవరి 25 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు సూచించారు. ములుగు మండలం రాయినిగూడెం పీమెచ్‌సీ పరిధిలోని జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ.. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వలన ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యొక్క సదుపాయాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని తెలిపారు. దాని ద్వారా ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్కు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో సమన్వయంతో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా అసంక్రమక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, వైద్యులు శ్రీకాంత్, ప్రసాద్, నాగ అనేశ్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### - కలెక్టర్ దివాకర టీఎస్

### - పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశాం: ఎస్పీ

ములుగు రూరల్ , ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్రంలో ఈనెల 27న జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం జిల్లాలోని ఆయా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఉపాధ్యాయ ఓటర్లు 628మంది ఉన్నారని, 9పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఒకరి చొప్పున పీఓ, ఏపీఓ, ఇద్దరు ఓపీఓలు మొత్తం నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందన్నారు. 9పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.






ప్రతీ పోలింగ్ కేంద్రానికి 200ల మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయన్నారు. పోలింగ్ సామాగ్రి తరలింపు పటిష్ఠ బందోబస్తు నడుమ తరలిస్తామని, 4స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 2స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని, పౌరులు, ఓటర్లు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

### 200 మంది పోలీసులతో భద్రత : ఎస్పీ శబరీష్

ఈనెల 27న ములుగు జిల్లాలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 200లమంది పోలీసు అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామని ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 144సెక్షన్ అమలులోఉంటుందని, ఓటరు కానివారు పోలింగ్ కేంద్రం వద్దకు రావొద్దన్నారు.







# నిర్దేశిత గడువులోగా ఉపాధి పనులను పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

వేలేరు, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత ఉపాధి హామీ పనులను మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర లో రూ. 2.80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రైతుల పంట కుంట (ఫార్మ్ పాండ్), రూ. 84 వేలతో నిర్మిస్తున్న పాడి పశువుల షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంతమంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు . 79 మంది ఉపాధి పనులకు హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా మల్లికుదుర్లలో ఉద్యాన పంట సాగులో భాగంగా రూ. 2.60 లక్షల వ్యయంతో ఎకరం విస్తీర్ణంలో అత్యధిక 335 మామిడి మొక్కలు నాటిన తోటను కలెక్టర్ సందర్శించి వాటిని గురించిన







వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు నిబంధనల మేరకు పని దినాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీ పను లు జరుగుతున్న ప్రదేశాలలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, షెడ్ నెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు. మల్లికుదుర్లలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి వాటి పనులను నాణ్యతతో పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి కవిత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి కవితే నని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధి తో ఫోన్ లో మాట్లాడారు.మహబూబాబాద్ పర్యటనలో ఎమ్మెల్సీ కవిత రైతుల పై కపట ప్రేమ చూసి ప్రజలు నవ్వుకుంటున్నార న్నారు.పది ఏళ్ల అధికారంలో ఉన్నపుడు మిర్చి రైతులు గుర్తుకు రాలేదు,ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు సంకెళ్ళు వేసి జైలు కు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ధ్వజమెత్తారు.పది ఏళ్ళలో మిర్చి కి 25,000 వేల మద్దతు ధర ఎందుకు కల్పించలేక పోయారు...?ఈరోజు వచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత కక్ష సాధింపు సరైనది కాదన్నారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం ఆరోపణలు చేస్తున్నది..తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు.వరదలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తిరిగినం అని చెప్పన్నారు సిగ్గు చేటు.ప్రతి నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉన్నది,ప్రతి కుటుంబానికి ఎవరైతే నష్టపోయిల్లో అందరికీ కూడ నష్టపరిహారం ఇచ్చింది.ఆ రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కరూ కూడా కనిపించలేదు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కవిత లిక్కర్ స్కామ్ లో తెలంగాణ పరువును బజారున పడేసిన ఎమ్మెల్సీ కవిత ఈరోజు రేవంత్ రెడ్డి గారి పై వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు.కేవలం అవినీతిపై పోరాటం చేసిన క్రేజీవాల్ తో సన్నిహితంగా ఉండి అయేనే రాజకీయాన్నె మనుగడకు ప్రశనర్థకం గా మారింది ఈరోజు డిపాజిట్ కూడా గల్లంతు అయ్యింది డిల్లీలో అంటే కేవలం కవిత చేపట్టే,క్రేజీవాల్ అవినీతి మీద పోరాటం చేసింది ఆయనని కూడా లిక్కర్ స్కాంకు అనువయించి ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణం కూడా కవితే,అలాంటి మచ్చలేని నాయకుడ్ని కనుమరుగు చేసిన ఘనత కవితకే దక్కుతుంది.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది తల్లి సోనియా గాంధీ ,కాంగ్రెస్ పార్టీ,మేము ఎంపీలు అందరం కలిసి పోరాటం చేసిన తెలంగాణలో నువ్వు,మీ నాయన కెసిఆర్, మీ అన్న కేటీఆర్ , మీ బావ హరీష్ రావు పదవులు అనుభవించారంటే అది కాంగ్రెస్ పార్టీ భిక్షే అని మర్చిపోవద్దు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం చూస్తే బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒక్కటే అని అర్థమవుతున్నది.పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పరోక్షంగా బిజెపికి కూడా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సంగతి తెలంగాణ ప్రజానీకానికి తెలుసు.మరోసారి కూడా రుజువు అయింది ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పరోక్షంగా బిజెపికి మద్దతిస్తున్నట్లు కూడా స్పష్టమవుతున్నది.తెలంగాణలో బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి స్థానం లేదు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతే జరిగింది,లక్షల కోట్లు కుంభకోణం చేసి దోచుకున్న సంగతి ప్రజలకు తెలుసు ఖబర్దార్ కవిత ఇలాంటి మాటలు మాట్లాడితే సరైనది కాదు అని ఎంపీ బలరాం నాయక్ తీవ్రంగా మండిపడ్డారు

## శంభో శంకరా....!

మొదటి పేజీ తరువాయి..



ఆవిర్భావ కాలమే మహా శివరాత్రి. అం దుకే ఈ రోజున భ క్తులు ఎంతో నిష్ఠతో స్వామి వారిని కొలు స్తారు. కఠిన ఉపవా సం తో ముక్కం టిని ఆరాధిస్తారు. శివునికి ప్రీతికరమైన ఈ రో జున అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుక నేందుకు భక్తులు ఉమ్మడి జిల్లాలోని శైవ క్షేత్రాలు ము స్తాబయ్యాయి. రంగు రంగు విద్యుద్దీపాల్లో దేదీప్యమానంగా వెలుగుతీను తున్నాయి. ఆలయాల్లో శివ కళాణోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. ఇందు కోసం ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. శివరాత్రి సందర్భంగా నగరాలతో పాటు పట్టణాల్లోని మార్కెట్లో పండ్ల అమ్మకాలతో సందడి గా మారాయి.

# శ్వేతార్కలో నేడు,రేపు మహాశివరాత్రి ఉత్సవాలు

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 25 :మేజర్ న్యూస్ (సూర్య) మహాశివరాత్రి సందర్భంగా కాజీపేట శ్వేతార్క మూల గణపతి ఆలయంలో బుధవారం, గురువారం రెండు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. పూజ ఇత్యాధి కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారంతెల్లవారు జామున 4-30 ని॥లకుమంగళ వాయిద్య సహిత శ్రీసంతానాగలింగేశ్వరస్వామివారి మేలుకొలుపు, లఘున్యాసపూర్వక రుద్రాభిషేకము,ఉదయం 5-30 ని॥ల నుండి మ 12-30 ని॥ల వరకు తిరిగి సాయంత్రం 3-30 ని॥ల నుండి 8-00 గం॥ల వరకు పంచామృత ,రుద్ర, బిల్వోదక అభిషేకములు, భక్తులకు దర్శనాలు అనంతరం తీర్థప్రసాదాలు అందజేస్తారని తెలిపారు. ఉదయం జరిగే కార్యక్రమాల్లోఉదయం 10 గంలకు సహస్ర మోదక లక్ష్మీ గణపతి హోమము, శ్రవణ నక్షత్రము సందర్భంగా లక్ష్మీనారాయణ సహిత రుద్ర మహా హోమము, రాత్రి 7-15 ని॥లకు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవము మహదాశీర్వాదము, తీర్థ ప్రసాద వితరణ చేస్తారన్నారు.అనంతరంరాత్రి 10-00 గంటల నుండి మధ్య రాత్రి 12-28 ని॥లకు మహాప్రాశస్త్యమైన లింగోద్భవ సమయాన 1008 మృత్తిక లింగాలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము నిర్వహిస్తారని, ఈ క్రమంలో జాగరణ, సాహిత్య సాంస్కృతిక భజన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు పూలు,పూలమాలలు, పసుపు, కుంకుమ,కొబ్బరికాయలు,విభూది బిల్వపత్రాలను తీసుకురావాల్సిందిగా ఆలయ అర్చకులు సూచించారు.అలాగే గురువారం(27-2-2025)ఉదయం 9 గంటలకు అన్నాభిషేకం, లఘున్యాసపూర్వక రుద్రాభిషేకము, మధ్యాహ్నం 12 గంలకు తీర్థప్రసాద, మహా అన్నప్రసాద వితరణ నిర్వహిస్తారన్నారు.పూజా కార్యక్రమములో పాల్గొన దలచిన భక్తులు దేవాలయంలో పేరు నమోదు చేసుకోవాలని, అభిషేక అర్చన పూజల్లో గోత్రనామాలు చదివించ దలచిన భక్తులు అభిషేకం రూ: 101,అభిషేకం, అర్చన, రూ:151రుద్రాభిషేకం రూ:201, కళ్యాణం రూ: 816 లను ఆలయ సెల్ నెంబర్ కు 9347080055 ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం ద్వారా చెల్లించి భక్తుల గోత్రనామాలు వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని,భక్తులు పై తేదీలు గమనించి శ్రీ



సంతానాగలింగేశ్వర, శ్రీశ్వేతార్కమూలగణపతిస్వామి వారి మహోత్సవాల్లో పాల్గొని స్వామి వార్ల అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# క్షేత్ర స్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### -కలెక్టరేట్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలను

### ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ (సూర్య): క్షేత్ర స్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని, సూచించారు.ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కేజీవిబి పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన



హాస్పటల్ ను తనిఖీ చేశారు.వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్య బోధనలు అందించాలని,క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్త మమైన వైద్య సేవలు అందించాలని,హాస్పటల్లోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలుప్రోత్సహించాలన్నారు.ఓపి రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని





ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

---

## ఆలయ నిర్మాణానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ విరాళం అందజేత



రాయపర్తి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఏకే తండా గ్రామంలో త్వరలో జరగబోయే బొడ్రాయి పండుగ ఉత్సవాలలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం 30,000 రూపాయలను విరాళంగా అందజేశారు ఇట్టి రూపాయలను ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడం వలన ఆ గ్రామాలు సుఖసంతోషాలతో గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు ఆలయాలయ నిర్మాణంలో సహాయ సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ₹గుగులోత్ జాజు నాయక్, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, మాజీ ఎంపీటీసీ మునావత్ వెంకన్న,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోత్ వసుంధర్ నాయక్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ రమేష్,మాజీ ఉపసర్పంచ్ మునవత్ రవి,బోడ పిర్యా,తదితరులు పాల్గొన్నారు.



## పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్ఐ

గణపురం రూరల్ , ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళలో మహాశివరాత్రి పర్వదిన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఎస్ఐ రేఖ అశోక్ పరిశీలించారు. శివ పార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు వస్తున్న భక్తులు చెల్పూర్ నుండి ధర్మారావుపేట మీదుగా వచ్చే వాహనాలు ఐకెపి సెంటర్ లో ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా గాంధీనగర్ వెలుతుర్లపల్లి మీదుగా వచ్చే భక్తులు సినిమా థియేటర్, వెంచర్ సమీపంలో వాహనాలను పార్కింగ్ చేయాలని ఎస్సైతెలిపారు. ప్రతి ఒక్కరు వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే నీలపాలని,ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపితె జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళను తల్లిదండ్రులకు అప్పగించిన సఖి సెంటర్ నిర్వాహకులు



కాటారం, ఫిబ్రవరి 25 , మేజర్ సూర్య న్యూస్: మతిస్థిమితం కోల్పోయి, బట్టలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న మహిళని ఆమె తల్లిదండ్రులకు అప్పగించినట్లు సఖి సీఏ గాయత్రి తెలిపారు .జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొండంపేట పరిసరాలలో మతిస్థిమితం లేకుండా, ఒక యుక్త వయసు మహిళ బట్టల్లేకుండా తిరుగుతుందని మహిళా హెల్ప్ లైన్ 181 కి ఫోన్ ద్వారా రాజబాబు అనే రిపోర్టర్ సమాచారం అందించారని,మహాదేవపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక , అంగన్ వాడి సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, టీచర్ కళ్యాణి సహకారంతో రెస్క్యూ నిర్వహించినట్లు వివరించారు. సఖి కేంద్రానికి తీసుకువచ్చి కొత్త బట్టలు వేయించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సదరు మహిళ కాటారం మండలం అంగడి బజార్ కు చెందిన పులి సంధ్యారాణి (36) గా గుర్తించారు. దాంతో కాటారం ఎస్సై అభినవ్ సహకారంతో బాధిత మహిళ పూర్తి వివరాలు సేకరించి, ఆమె తండ్రి పులి అంకూస్, అక్క బావలు స్వరూపరాణి పోశం లకు అప్పగించారు.



సంధ్యారాణి వైద్యం కోసం సఖి సెంటర్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కేసు వర్కర్ సరిత, మల్టీపర్పస్ స్టాప్ సుమలత పాల్గొన్నారు.

# హరికృష్ణ గెలుపును ఎవ్వరు ఆపలేరు

## బహుజన బిడ్డను గెలిపించుకోవాలి

## తెలిసి తెలిసి పట్టభద్రులు తప్పు చేయకూడదు

## బీఎస్పీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హరికృష్ణ కు ప్రచారం





కమలాపూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. పట్టభద్రుల వద్దకు వెళుతూ ఆయా పార్టీల కార్యకర్తలు ఓటును అభ్యర్థిస్తున్నారు. కానీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ చాపకింద నీరులా తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు రెడ్డి సామాజిక వర్గం నుండి అభ్యర్థులను పోటీలో నిలబెట్టడంతో ప్రసన్న హరికృష్ణకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. ప్రసన్న హరికృష్ణ బీసీ నినాదంతో పట్టభద్రుల వద్దకు వెళుతూ మన ఓటు మనమే వేసుకోవాలని కోరుతున్నారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 2188 ఉండగా అందులో పురుషులు 1530 మంది మహిళలు 658 మంది ఉన్నారు. ఇందులో రెడ్డి,వెలమ సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రులు 20 మంది లోపే ఉన్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ తనకు మద్దతుగా నిలుస్తున్న బీఎస్పీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల నాయకత్వానికి ఎప్ప



టికప్పుడు సూచనలు చేస్తూ బీసీ నినాదాన్ని బలంగా తీసుకెళ్తున్నారు. బీఎస్పీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలో గడపగడపకు వెళ్తూ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ కు సమాజంపై పట్టభద్రుల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు.19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయం నుండి ఇప్పటివరకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయనే ఉద్దేశంతో బలమైన ప్రతిపక్షం లేకపోవడంతో ప్రభుత్వాలు వారి సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఒంటెద్దు పోకడలు పోతున్నాయని ప్రశ్నించే గొంతుకు గా శాసనమండలిలో అడుగుపెట్టి ఉద్యోగ ఉపాధి అంశాలపై ప్రభుత్వం మెడలు వంచాలనే సంకల్పంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ మన ముందుకు వస్తున్నాడని తెలిపారు. ఆదివారం కరీంనగర్ జ్యోతిరావు పూలే మైదానంలో నిర్వహించిన పట్టభద్రుల సింహ గర్జన సభలో పట్టభద్రులకు ఇచ్చిన 8 హామీలకు కట్టుబడి ఉంటానని సభలోనే బాండ్ పేపర్ పై సంతకం చేశారని అలా బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరైనా బాండ్ పేపర్ పై సంతకం చేశారో లేదో పట్టభద్రులు ఆలోచించుకోవాలని కోరారు. 8 హామీలలో తన జీతం లో నుండి 50 శాతం పేద విద్యార్థుల కోసం ఖర్చు చేయడం, జాబ్ క్యాలెండర్, పోస్టుల పెంపు, నిరుద్యోగులకు ఉచిత జాబ్ కోచింగ్, నిరుద్యోగులకు ఉచిత జాబ్ మేళాలు, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, గ్రంథాలయాల్లో ఉచిత మధ్యాహ్న భోజనం, విద్యా వ్యవస్థ బలోపేతం వంటి అంశాలతో మన కోసం ప్రశ్నించడానికి వస్తున్న ప్రసన్న హరికృష్ణ కు పట్టభద్రులుగా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్డిల గెలుపు కోసం పట్టభద్రుల వద్దకు వెళ్లి వంగి వంగి దండాలు పెడుతున్న బీసీ ఎస్సీ సోదరులను చూస్తే జాలి వేస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తిరుగుతున్న బీసీ ఎస్సీ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్న ఎన్నడూ పట్టభద్రుల పక్షాన గళం విప్పని వారికోసం ఎందుకు అంత తాపత్రయం పడుతున్నారని, ఎందుకు బీసీ బిడ్డ అయిన ప్రసన్న హరికృష్ణ కు మద్దతుగా నిలవడం లేదని ప్రశ్నించారు. రెడ్డి అభ్యర్థుల గెలుపు కోసం ఓటు అభ్యర్థించడం కోసం వస్తున్న ఎస్సీ, బీసీ నాయకులను ఎందుకు బీసీ బిడ్డ అయిన ప్రసన్న హరికృష్ణ కు మద్దతుగా ప్రచారం చేయడం లేదు అని ప్రశ్నించమని పట్టభద్రులను కోరారు. మండలంలో పట్టభద్రులంతా ప్రసన్న హరికృష్ణ కే జై కొడుతున్నారని స్పష్టం చేశారు. ఈనెల 27న జరిగే ఓటింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటుగా ప్రసన్న హరికృష్ణకు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 3 పై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెరచాటున పట్టభద్రులు వేసే ఓటుతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్, హరికృష్ణ టీం సభ్యులు పోరండ్ల తిరుపతి, గుండెకారి రవి, ఎగ్గడి సతీష్, అశోక్, సత్యం పెరుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ప్రధాన రహదారి

## పలుచోట్ల గుంతలు.. పొంచి ఉన్న ప్రమాదం

రేగొండ,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండల పరిధిలోని జాతీయ రహదారి ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. పరకాల నుంచి



భూపాలపల్లి జిల్లా ప్రధాన రహదారి గుండా నిత్యం రద్దీగా వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే నేడు మహా శివరాత్రి సందర్భంగా కాళేశ్వర పుణ్యక్షేత్రానికి,రామప్ప దేవాలయానికి,కోటగుళ్ల ఆలయాల దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో ఈ రహదారి గుండానే వెళ్ళాలి. కానీ రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండల పరిధిలోని రూపిరెడ్డిపల్లి నుంచి రేగొండ మండల కేంద్రం మధ్యలో అలాగే రేగొండ నుంచి నారాయణపురం-కొత్తపల్లి(బి) గ్రామాల మధ్య పలు చోట్ల గుంతలు పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గుంతల వల్ల వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల సంబంధిత అధికారులు గుంతలు పడిన చోట్ల రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. నాణ్యతా లోపం వల్లనో, భారీ వాహనాల ప్రభావం వల్లనో గతంలో గుంతలను పూడ్చిన ప్రాంతంలోనే రోడ్డు మళ్ళీ దెబ్బతిని ప్రమాదకరమైన గుంతలుగా ఏర్పడ్డాయి.నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఇలా గుంతలు పడటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో ఈ గుంతల ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదమరిచి వాహనం నడిపితే ప్రమాదం బారిన పడక తప్పదని పలువురు వాహనదారులు వాపోయారు.ఈ రహదారి గుండా



ప్రయాణం చేయాలంటే ఎలాంటి ప్రమాదం బారిన పడతామో అని వాహనదారులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదం జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను మాత్రం చేపట్టడం లేదని, కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం లేదని వాహనదారులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.





# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### క్షేత్ర స్థాయిలో చివరి ఇంటి వరకు నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్

### నీటి సరఫరా తీరు మెరుగు పట్ల కలెక్టర్, కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు

వరంగల్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణం గా చివరి పాయింట్( టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరా లో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి అయిన నేపథ్యం లో నీటి సరఫరా ను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరు పై ఎప్పటికపుడు అధికారులను







అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యం లో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరు పై వాకబు చేయడం పట్ల ఏఈ ని ప్రశంసించారు . ఈ సందర్భం గా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కావడంతో తద్వారా శివ నగర్ ప్రాంతం లో వేసవి కాలం లో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు దేశాయి పేట లో బల్దియా చే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరు తో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్ కు ఎంత రా వాటర్ చేరుతుంది,నీటి శుద్ధీకరణ కు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి ,ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ,ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్ శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు హరి కుమార్ మొజామిల్ తదితరులు పాల్గొన్నారు



# వచ్చే వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 25 ,మేజర్ న్యూస్ సూర్య: రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఏస్ ప్యాకెట్లను అందజేయాలని తెలిపారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. వేసవి





కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తు పదార్థాలను సేవించకూడదని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళలో నేడే శివ కళ్యాణ మహోత్సవం

గణపురం రూరల్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో నేడు శివ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు నేడు బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు శివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.





## అల్ఫోర్స్ నరేందర్ భారీ మెజార్టీతో గెలిపించాలి

### మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్

కాటారం, ఫిబ్రవరి 25, మేజర్ సూర్య న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని శంకరంపల్లి తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ అన్నారు . మంగళవారం గ్రామంలో స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు బలపరిచిన ఉమ్మడి కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిరుద్యోగ సమస్యలను పరిష్కారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొనగిరి శ్రీకాంత్, హనుమాన్, కుమ్మరి సది, కందునూరి రంజిత్, బండారి మల్లేష్, రవితేజ, ప్రభుదేవా, ఆకాష్, రాజేందర్, గోన మహేష్, ఊరకొండ శ్రీకాంత్, బట్టు శ్రీశైలం, చిగురు రవి, తోట మల్లేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు....

# ఆశ్రమ బాలలకు ఉచిత వైద్య శిబిరం




వరంగల్ లీగల్: ఫిబ్రవరి 25 :మేజర్ న్యూస్ (సూర్య) రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ,శ్రీ చక్ర ఆసుపత్రి యాజమాన్యం ఎనుమాముల మార్కెట్ రోడ్ లో గల ఇండియన్ డిసిపుల్ మిషన్ లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి వివి నిర్మల గీతాంబ మంగళవారం ప్రారంభించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ బాలల భవిష్యత్ కు బంగారు పునాదులు వేయాలని, ఆశ్రమంలోని పిల్లలు వివిధ జబ్బుల బారిన పడుతుంటారని ,పిల్లలు అనారోగ్య సమస్యలను త్వరగా గుర్తించి, సరియైన పౌష్టిక ఆహారాన్ని అందించి, వ్యాధులకు గురికాకుండా యాజమాన్యం చూసుకోవాలని తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఇలాంటి ఆశ్రమాలను ప్రోత్సహిస్తూ వారికి సహకరించాలన్నారు. పిల్లలు వారి ఆరోగ్య సమస్యలను వైద్యులకు తెలిపి, తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ క్రమంలో శిబిరంలో 50 మంది పిల్లలకు ఉచిత పరీక్షలు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు అందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి యం.సాయికుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్




రాచర్లసురేష్,హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్.ప్రభాకర్ రెడ్డి, కే.ప్రవీణ్ కుమార్, ఏ.విజయ్ కుమార్, జి.నరేష్, బి.రవీందర్ రెడ్డి, జి.రవి కుమార్, జి.నరేష్, శ్రీ చక్ర ఆసుపత్రి బాధ్యులు శరత్, మార్క్స్ విజన్ ఆసుపత్రి డాక్టర్ వేముల ప్రసాద్, డాక్టర్ దివ్యధాత్రి, డాక్టర్ గోపీనాథ్, ఆశ్రమ నిర్వాహకులు స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా

## ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని,పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మాందాటి సుదర్శన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎండి అఫ్రోజ్, ఎండీ నయీమ్, మంద యాకుబ్ రెడ్డి మచ్చ నిలయ్య,ఎనగందుల మురళి, ఇల్లందుల భగవాన్, కందికట్ల రాజయ్య, మచ్చ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేళ...

### ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

### ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ



హనుమకొండ, ఫిబ్రవరి 25 ,మేజర్ న్యూస్ సూర్య: మహాశివరాత్రి వేళ ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలిపారు. నేడు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాది గా తరలివస్తారని తెలిపారు. కానీ ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవు అని భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్ధీకరణ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ములుగు గీ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతి ఇస్తామని తెలిపారు. భక్తులు ఇది గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే ములుగు గీ రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వా హనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాల యం మీదుగా ప్రయాణించాలని తెలిపారు. అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహ నాలు పార్కింగ్ చేయరాదని, రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదని తెలిపారు. అంతే కాకుండా వే యిస్తం భాల ఆలయ పరిసర ప్రాంతాలలోని మెయిన్ రోడ్డు లో వా హనాలను పార్కింగ్ చేయరాదని పేర్కొన్నారు. ఈ ఆ ంక్షలు బుధవారం (నేడు) ఉదయం 3 గంటల నుండి గు రువా రం మధ్యాహ్నం12 గంటలవరకు కొనసాగు తాయన్నారు.



## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

రాయపర్తి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య): నేడు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ కి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలోని శివాలయాలు శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబయ్యాయి భక్తులు దేవాలయాలను విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా అలంకరించారు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ బందేల బాలరాజు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని శివపార్వతుల కల్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రేగొండ, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల చెరువులో పడి మృతి చెందిన మత్స్య కా ర్మికుడు పోలు ఓదేలు కు టుంబాన్ని శ్రీ మిత్ర ఫౌం డేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ పరామర్శించి ఆర్థిక సాయం అందించా రు. మండలంలోని కొడవ టంచ గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోలు ఓదేలు పది రోజుల క్రితం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ రమేష్ ఓదేలు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఓదేలు చెరువులో పడి మృతి చెందడం చాలా దురదృష్టకరమని అన్నారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు శంకర్, మహేందర్, పిట్టల రమేష్, గణపురం యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, యూత్ నాయకులు వంశీ, స్వామి, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్మెంట్కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28వ తేదీన విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11 కెవి ఉప



విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీను బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్

కాటారం, ఫిబ్రవరి 25 , మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేసి శ్రీను బాబు పై తన అభి మానాన్ని చాటుకున్నారు.యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా దుద్దిళ్ళ కుటుంబం నియోజకవర్గానికి ఎనలేని సేవలను అందిస్తూ, నియోజకవర్గాన్నీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో 25 సార్లు రక్తదానం చేసిన కడారి విక్రమ్ ను నిర్వాహకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు.






# ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ఎరువుల కొరత రాకుండా సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రాం సాయి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్లు దగ్గర, 650 టన్నులు మార్క్ఫెడ్ వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

### యువత మత్తుకు బానిస కావొద్దు...

### ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకోవద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 25 ,మేజర్ న్యూస్ సూర్య: మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మత్తు పదార్థాల నియంత్రణపై విద్యా, వ్యవసాయ, ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ





పాఠశాలలు,కళాశాలల్లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తోన్న బ్యాగ్ డే ను సమర్ధవంతంగా నిర్వహించాలని, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ప్రతి పదిహేను రోజులకోసారి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకు రావచ్చన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలన్నారు.యువత మత్తుకు బానిస కావొద్దని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం గురించి ఫిర్యాదు చేయడానికి డయల్ 100 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్ కవర్ ద్వారా ఎస్హెచ్ఓలకు, పోలీసు అధికారులకు, కలెక్టరేట్ లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎటువంటి భయాలు, అపోహలకు గురికావొద్దని, ఈ విషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ. 5 వేల నజరానా ఇస్తామని ప్రకటించారు.సమీక్ష సమావేశంలో డీఏఓ రామారావు నాయక్, డీఈఓ రమేష్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లాలో పది వార్షిక పరీక్షలకు 41 సెంటర్లలో
### మొత్తం 6238 మంది విద్యార్థులు
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూ సూర్య: జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≡ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు 41 సెంటర్లలో మొత్తం 6238 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున





41 సిట్టింగ్ స్క్వాడ్ లు, 41 చీఫ్ సూపరింటెండెంట్ లు, 41 డిపార్ట్మెంటల్ అధికారులను నియమించమని తెలిపారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు సందేహాల నివృత్తికి 9000293231, 9989544981 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, వివిధ శాఖల సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి లో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో నీటి కొరత లేకుండా ,వృదాను అరికట్టి స్వచ్ఛమైన త్రాగునీటిని ఇంటింటికి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం మండల ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవో లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి లతో పాటు పాల్గొని జిల్లాలో వేసవి కాలం నీటి ఎద్దడి నివారణ పై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి గత అనుభవాల దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేతి బోర్లు పనిచేయని వాటిని గుర్తించి తక్షణమే రిపేరు చేయించి ఆయా ప్రాంతాలలో నీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . మిషన్ భగీరథ పైపు లైన్ లికేజీలను అరికట్టేం దుకు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

#### రోజువారీ గా గ్రామాలలో పంచాయితీ

సెక్రటరీల తో ఎంపీడీవో ,మండలాల ప్రత్యేక అధికారులు సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామాల ప్రజలకు నీటి సరఫరా పై ప్రక్షాళన చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.త్రాగునీటి శుద్ధీకరణ అనేది తప్పని సరి అని ఓహెచ్ఎస్





ట్యాంకు శుభ్రత, క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ తో ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధిలో ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలకు ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి,నర్సంపేట నియోజక వర్గ ప్రజలకు పాలేరు రిజర్వాయర్ నుండి నీటి సరఫరా జరుగుతుందని ,వాటిని శుద్ధీకరణ , ఫ్లోరినేషన్ చేసి నగర,గ్రామ ప్రజలకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.జిల్లా లో ఎక్కడ సమస్య ఉన్న తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో ప్రస్తుత పరిస్థితిని మండలాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి ఎప్పటికప్పుడు నీటి వృధాను అరికట్టాలని భూగర్భ జలాలను కాపాడుకొనుటకు ఇంకుడు గుంతల ఏర్పాటు ఎంతైనా అవసరం అని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కల్పన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి నీటి ఎద్దడి ప్రస్తుతం లేదని ఎక్కడైనా సమస్య ఉన్నట్లు అయితే తక్షణమే పరిష్కార చర్యలు తీసుకుంటామని అన్నారు. కమిషనర్ అశ్విని తానాజి వాకాడే మాట్లాడుతూధర్మసాగర్ నుండి నీరు సరఫరా అవుతుందని, వేసవికి తగినంత నీరు అందుబాటులో ఉందని, డిమాండ్ దాదాపు 205 ఎం ఎల్ డి మరియు మేము సగటున 215 ఎం ఎల్ డి సరఫరా చేస్తున్నామని, దాదాపు 3100 కి.మీ. పంపిణీ నెట్వర్క్ మరియు 125 ఈ ఎల్ ఎస్ ఆర్ లు ఉన్నాయని చెప్పారు. గత సంవత్సరం ఎటువంటి ప్రధాన సమస్యలు లేవని, ఈ సంవత్సరం కూడా ఎటువంటి ప్రధాన సమస్యలు లేవని తెలిపారు. వేసవిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడతున్నట్లు తెలిపారు. జెడ్పి సీఈవో రామిరెడ్డి మాట్లాడుతూ మండలాలలో ఏలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కార చర్యలు క్షేత్రస్థాయిలో పర్యటించి పంచాయతీ సెక్రెటరీలు ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ వర్ధన్నపేట మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గ్రామ ప్రజలకు ఏలాంటి నీటి ఎద్దడి లేకుండా చూస్తామని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని అన్నారు.మున్సిపల్ కమిషనర్ నర్సంపేట మాట్లాడుతూ ప్రస్తుతం నర్సంపేటలో ఎలాంటి నీటి సమస్య లేదని ఏదైనా సమస్య ఉన్నట్లయితే తక్షణ కర్తవ్యంగా సమస్యలను పరిష్కరించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ ఎస్సి ఎన్ కరుణాకర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి నల్లాలను నీటి సరఫరా జరుగుతుందని, ఎండాకాలం నీటి ఎద్దడి పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు మిషన్ భగీరథ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### తుది రాండమైజెషన్ ద్వారా
### పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి

వరంగల్, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాల వారిగా వేరు చేసి పంపిణీ చేస్తున్న తీరు ను పరిశీలించారు. అనంతరం పోలింగ్ సిబ్బంది తుది రాండామైజెషన్ కలెక్టర్ నిర్వహించి జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 13 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని,






వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా 6 రూట్ లు, రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఎన్నికల పర్యవేక్షకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పనకు చర్యలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

వేలేరు, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలోని వసతులు, చిన్నారులు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కోసం తయారు చేసిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందించిన స్టడీ మెటీరియల్ ను తనిఖీ చేశారు. చిన్నారులతో కలెక్టర్ సంభాషించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్లు, గర్భిణీలు





బాలింతలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని 220 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన పనులు తుది దశలో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ





డోర్నకల్ ఫిబ్రవరి 25: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ చాప్లాతండా దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొర్ల సత్తిరెడ్డి,డోర్నకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న,మాజీ ఉపసర్పంచ్ ఎర్రబోయిన.శ్రీనివాస్,నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్ పరామర్శించి ప్రమాద సంఘటన వివరాలు ఆరా తీశారు.అందరూ త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులుతాళ్ళూరి.గంగాధర్,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, డోర్నకల్,కురవి,సీరోల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాలం.రవీందర్ రెడ్డి మండల నాయకులు అంగోత్ వెంకన్న,మాజీ సర్పంచ్ రాయల వెంకటేశ్వరబాబు,కాంగ్రెస్ యువజన నాయకుడు సురేష్ పాల్గొన్నారు

## మాజీ ఉపసర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లాలు తండా గ్రామ మాజీ ఉప సర్పంచ్ గూగులోత్ నరేందర్ తండ్రి తావుర్య అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు జాటోత్ అరుణ హరిచంద్,దార్ల రాంమూర్తి,బానోత్ రామన్న, ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య,మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ రాణి కల్వకుంట్ల కవిత వేం నరేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

### 10 సంవత్సరాల నుండి కేసముద్రం మార్కెట్ యార్డ్ గుర్తుకు రాలేదా?
### తీహార్ జైల్లో చిప్పకూడు తిన్న కల్వకుంట్ల కవిత ఇతరులను విమర్శించే ముందు ఆలోచించాలి.
### మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత పై మండిపడ్డ ఇనుగుర్తి మండల కాంగ్రెస్ నాయకులు.




ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో తీహార్ జైల్లో చిప్పకూడు తిన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ మరియు జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య అన్నారు.సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించి మాట్లాడిన తీరును ఖండిస్తూ మంగళవారం ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కవిత కేసముద్రం మార్కెట్ ను సందర్శించడం సంతోషమే కానీ భారతదేశంలో రెండవ పెద్ద స్థానంలో ఉన్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాత్రం రైతులు పండించిన పంటలకు అత్యధిక ధరలను కల్పిస్తూ, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి నాయకత్వంలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరుణంలో లిక్కర్ కు దూరంగా ఉండాల్సిన స్త్రీ ఏకంగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో తీహార్ జైల్లో నెలల తరబడి శిక్షను అనుభవించడం స్త్రీజాతికి సిగ్గుచేటు అని పర్యటనలో మాట్లాడడానికి వేరే ఏం లేక ఏదో ఒకటి మాట్లాడాలి అనే సాకుతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఆనాడు రైతుల కోసం గిట్టు బాటు ధరలు అడిగితే మీ నాన్న, మీ అన్న, మీ బావ రైతుల చేతులకు సంకెళ్లు వేస్తే గుర్తుకురాని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతులకు ఏకంగా బోనస్ కూడా అందిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేని మీ కుటుంబం ఎన్నికల్లో ఓడిపోయినందుకు అధికారం లేక పిచ్చి లేచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని 10 సంవత్సరాల కాలం నుండి గుర్తుకురానికే కేసముద్రం మార్కెట్ యార్డ్ ఇప్పుడు ఎందుకు గుర్తొస్తుందని అన్నారు.సామాన్య రైతు కుటుంబం నుండి ఒక్కొక్క మెట్టు ఎదిగిన రైతు బిడ్డ వేం నరేందర్ రెడ్డిని విమర్శించడానికి మీ లాగా తండ్రి పేరు చెప్పుకొని పదవులు తీసుకోలేదని అన్నారు.త్వరలోనే కేరళ లిక్కర్ కుంభకోణంలో వస్తున్న ఆరోపణలపై జైలుకెళ్లేది ఖాయమని ఇంకోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, మలిశెట్టి శ్యామ్, మామిడి జనార్ధన్, గుజ్జునూరి బాబురావు, యాదగిరి, వల్లంల మురళి,కొలిపాక నారాయణ,యాకన్న, ఎల్లయ్య, చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు



**- విద్యుత్ శాఖ ఎస్ ఈ జె .నరేష్**

**- రూ. 9.23 లక్షలతో బ్రేకర్ ఏర్పాటు**

మరిపెడ,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ జె.నరేష్ అన్నారు.మరిపెడ మండలం ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్ ను ఎస్ఈ నరేష్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న గూడూరు మండలం విస్సంపల్లి,తుమ్మల చెరువు తండా,మరిపెడ మండలం వీరారం,బోట్యతండ గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేది అన్నారు.దీంతో ఇరు గ్రామాల ప్రజలు,రైతులు ఇబ్బందులు పడవలసి వచ్చిందన్నారు. వారి అభ్యర్ధన మేరకు వీరారం గ్రామానికి రూ.9.23 లక్షల నిధులు వెచ్చించి సపరేట్గా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇకనుంచి ఈ ఇరు గ్రామాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండదని ఈ తెలిపారు.ఈ రెండు గ్రామాలకు ఈ రోజు నుంచి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కారానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డి ఈ సునీత దేవి, తొర్రూర్ డి ఈ మధుసూదన్,మరిపెడ ఇంచార్జ్ ఏడిఈ,ఎల్లంపేట ఏఈ బి.అజయ్,ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్ రెడ్డి,డిఈ విద్యాసాగర్,చిన్న గూడూరు ఏఈ నవ్య,ఎల్లంపేట సబ్ ఇంజనీర్ రుబీనా,లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి



**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి**

**బైరి రవికృష్ణ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

హసన్పర్తి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య).తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు, పట్టబద్రులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చినప్పటి నుండి అగ్రవర్ణాలు బీసీల హక్కులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బీసీల గురించి పోరాడుతున్నాను అని చెప్తున్నా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బిఆర్ఎస్ పార్టీ పోటీ లో ఉన్న బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరానికి, అగ్రవర్ణ అహంకారానికి జరుగుతున్న ఎన్నికల్లో బీసీ ఉపాధ్యాయులు, పట్ట బద్రులు అగ్రవర్ణాలు ఇచ్చేటువంటి చిన్న చిన్న తైలాలకు లొంగిపోకుండా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. బీసీ వాదాన్ని, గలాన్ని, శాసనమండలిలో వినిపించాలంటే బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీ ఉపాధ్యాయులు, పట్టభద్రుల పైన ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజదేవి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మేర్గు శంకర్, హేమ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదు జిల్లాలో మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎక్కడున్నావు.

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): తమ నాయకుడు,సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించి మాట్లాడిన తీరును ఖండిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడారు.డిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలు పోయి తెలంగాణ పరువును బజారు పాలు చేసిన ఎమ్మెల్సీ కవితకు సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు,మా వేం నరేందర్ రెడ్డి ని విమర్శించే స్థాయి లేదని అన్నారు.మహబూబాబాద్ జిల్లాకు చెందిన 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎక్కడ ఉన్నారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు.మిర్చి పంట ధర కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుందని, ఆత్మ విమర్శ చేసు కోవాలని,బీఆర్ఎస్ పార్టీ బిజెపితో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ పడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంకనే మహబూబాబాద్ నియోజవర్గం అభివృద్ధి పదం వైపు నడుస్తుందని,

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసముద్రం మండలానికి చేసింది ఏమీ లేదని మార్కెట్ చైర్మన్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృధి ఓర్వలేక స్థానిక నాయకులు కవితని తీసుకొచ్చి ప్రజల మీద కపట ప్రేమ చూపు తున్నారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఅర్ ఎంత మంది రైతుల ప్రాణులు పొట్టన పెట్టుకున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ధన్నసరి సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంత రావు,ఓలం రమేష్,ఎండీ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, దామరకొండ ప్రవీణ్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష,కల్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,సామ సుధాకర్,వేణు,బెలియా, బనిశెట్టి వెంకటేష్, కనుకుల రాంబాబు,తరాల సుధాకర్, బానోత్ బాలు, బోడ విక్కి,బాల,శ్రీనివాస్, తోట అఖిల్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

మరిపెడ,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్(సూర్య):గుట్టుచప్పుడు కాకుండా ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్న ఇద్దరు దొంగలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. స్థానిక ఎస్సై బోలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ స్థూపం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనాలపై మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్,చందా సాయిబాబు ఇద్దరు అనుమానాస్పదంగా అనిపించడంతో ఆపి తనిఖీ చేయడం జరిగింది.వారి వద్ద సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో ప్రశ్నించగా బైక్ దొంగతనాల వ్యవహారం బయటపడింది.అనంతరం వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి తొర్రూరు కోర్టులో హాజరు పరచగా కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## పాలకుర్తి ఆలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు











### కోరిన కోరికలు తీర్చే మహిమగల దివ్య క్షేత్రం
### విద్యుత్ దీపాలతో అలంకరణ, ఏర్పాట్లుసర్వం సిద్ధం
### ధ్వజారోహణ కార్యక్రమంతో మొదలైన బ్రహ్మోత్సవాలు
### నేడు సాయంత్రం కన్నుల పండుగా
### స్వామి వారి కళ్యాణ మహోత్సవం

పాలకుర్తి పిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా పాలకుర్తి చండిక సమేత శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గుట్టలో స్వయంభులుగా వెలిసిన హరిహరుల క్షేత్రం పాలకుర్తి దివ్య క్షేత్రం, ఒక గుహలో సోమేశ్వర స్వామి, మరో గుహలో లక్ష్మీనరసింహస్వామి స్వయంభులుగా వెలిశారు. ఎంతో విశిష్టత గల ఈ మహా జాతర బ్రహ్మోత్సవాలకు సుమారు రెండు లక్షల మంది వరకు వస్తారు. తెలంగాణ నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. మహాశివరాత్రి రోజున స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహిస్తారు. ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే, కలెక్టర్ పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుండి మార్చి 1 వరకు నిర్వహించే జాతరకు భక్తులకు అన్ని వసతులు కల్పించారు. ఇప్పటికే ఆలయం విద్యుత్ వెలుగులతో, చలువ పందిళ్లతో సుందరంగా ముస్తాబయింది. దీంతో ఆలయానికి కొత్త శోభ సంతరించుకుంది. ఈ జాతరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మరియు అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ సమీక్షలు నిర్వహించి ఆయా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే జోరుగా పనులు జరుగుతున్నాయి.



పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, పంచాయతీ శాఖల సమన్వయంతో జాతర ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఆలయ ప్రాంగణంలో చదవ పందిళ్లు ఏర్పాటు చేశారు. తాగునీటి కోసం ప్రత్యేక ఏర్పాట్లతోపాటు వీరి వీరిగా చలివేంద్రాలను నెలకొల్పారు. బుద్ధులు దివ్యాంగుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించారు. భక్తులు బస చేయడానికి వసతులు కల్పించారు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.గుట్ట పరిసర ప్రాంతాల్లో నాలుగు చోట్ల వాహనాల పార్కింగ్ స్థానాలు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఈసారి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. ఈరోజు జరిగే కళ్యాణ మహోత్సవానికి ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సుమారు 208 మంది పోలీసులతో బందోబస్తు చేపడుతున్నట్లు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు జాతర ఐదు రోజులపాటు నిరంతర విద్యుత్ అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ రాంబాబు తెలిపారు.

**సమన్వయంతో జాతరను విజయవంతం చేస్తాం**
**మోహన్ బాబు ఈవో సోమేశ్వర దేవాలయం**

జాతర విజయవంతానికి మన్వయంతో పనిచేస్తున్నాం. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అన్ని రకాల దర్శనాలకు సాధ్యమైనంత వరకు తగ్గించి, సర్వ దర్శనాలను తొందరగా పూర్తి చేస్తాం. వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ దేవస్థానంలోకి తీసుకురావడానికి అనుమతి లేదు. ప్రసాదాల తయారీలోనూ నాణ్యత పాటించి అందరికీ అందేలా చర్యలు తీసుకుంటాం.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ లు చేసిన పాలకుర్తి తహసీల్దార్

పాలకుర్తి పిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఉన్న ఫర్టిలైజర్ షాపులను, వాటికి సంబంధించిన గోదాములను పాలకుర్తి తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ లను, బిల్ బుక్స్ ను చెక్ చేశారు. షాపుల్లో ఉన్న స్టాకు కు సమానంగా ఉన్నాయా అని పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ తనిఖీ చేసిన వారిలో అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఆర్ ఐ రాకేష్ లు ఉన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా హయగ్రీవ చారి మైదానంలో భక్తుల సహస్ర లింగార్చన



కాజీపేట,ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ నగర నడిబొడ్డున గల హయగ్రీవ చారి మైదానంలో మహాశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు. ఇండస్ ఫౌండేషన్ గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాల కంటే ఈ సంవత్సరం ఇంకా వైభవంగా నిర్వహిస్తున్నామని. ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతి పౌరుడు మన ప్రాంత విశిష్టత ఔన్నత్యాన్ని తెలుసుకునేలా కార్యక్రమాల నిర్వహణ ఉంటుంది. ఈ ఆలోచనతోనే ప్రతి సంవత్సరం ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కళ వైభవాన్ని చాటుతూ అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన సేవలందించి మన ఓరుగల్లు వైభవాన్ని చాటుతున్న ప్రతిభావంతులకు కాకతీయ పురస్కారాలను అందించి వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుంది. ఈ సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామీజీ స్వామి ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు వర్లచే ప్రవచనాలు నిర్వహించబడును. చందు యక్షగాన కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి దేశపతి శ్రీనివాస్, అనంత శ్రీరామ్ వారిచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం గురించిన సందేశాలు ఉంటాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరణి శివతాండవం, సహస్ర లింగార్చన, సప్త హారతి మొదలైన కార్యక్రమాలు ఉంటాయని భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవాన్ని తిలకించి తెలుసుకోగలరని ఎనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓరుగల్లులో అనువన శివతత్వం ఉన్నది. ఇక్కడ ప్రాంతంలో తవ్వకాలలో ఎక్కువగా శివలింగాల బయటపడ్డాయని, ఆ మహాశివుడు అనుగ్రహం తోనే నేడు ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని, మన ఓరుగల్లు గడ్డమీద జరిగే ప్రోగ్రామ్ ని ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు మరో కుంభమేళాను తలపించే విధంగా ప్రజలు, భక్తులు హాజరై పరమశివుడి దీవెనలకు పాత్రులు కాగలరని, ఇంతటి బృహత్తర కార్యక్రమం నిర్వహించాలన్న ఏనుగుల రాకేష్ రెడ్డి సంకల్పబలం దేవదేవుడి ఆశీస్సులతో నిర్వహించబడుతున్న, రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి భక్తులు, నాయకులు, ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై పరమశివుడి కృపకు పాత్రులు కావాలని వారన్నారు. తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయపాల్ రెడ్డి, ఎలగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్, కోఆర్డినేటర్లు అభిషేక్, దీపక్, సుఖాంత్, డా|| కొమురన్న, యాదగిరి, కోడారి రవి, జెట్టి రాజేందర్, ప్రశాంత, సుమంత్ గౌడ్, సతీష్ రెడ్డి, మనోజ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గండు నాగన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చారు.అనంతరం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్లపల్లి దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, గండు రమేష్, గండు లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# ఘనంగా పఠనోత్సవాలు







కమలాపూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో రెండు రోజులపాటు పఠనోత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పఠనోత్సవ, లిఖితోత్సవ, గణితోత్సవాల పేరుతో పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మీస రాజమల్లయ్య తెలిపారు. పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులతో పాటు ధ్రువపత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందు వరుసలో ఉండాలని ఈ కంప్యూటర్ యుగంలో విద్యనే జీవనానికి ఆధారమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆహ్లాదమైన వాతావరణంలో సబ్జెక్టులలో ఒకరికి ఒకరు పోటీ తత్వంతో చదివేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కరోనా సమయం నుండి చాలామంది విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు దగ్గరై విద్యకు దూరమయ్యారని అన్నారు. మొబైల్ ఫోన్ లను దూరం పెట్టి పుస్తకాలను దగ్గర చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిక్,సునీత, వీరబ్రహ్మేంద్ర చారి,భాస్కర్,రఘుపతి,జ్యోతి,సువర్ణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు





శాయంపేట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ కందకట్ల కోటేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా రోజుకు ఎనిమిది గంటలు చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి పై చదువులు తప్పకుండా చదవాలని, ఎలాంటి ఆటంకాలు ఎదురైనా చదువులను కొనసాగించాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాటలను, గురువుల మాటలను దృష్టిలో పెట్టుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టపగలు బొజ్జన్నపేటలో దొంగల బీభత్సం.



## క్లూస్ టీం ద్వారా దొంగల ఆచూకీ తెలుసుకోవడం కొరకు ఎస్ఐ సురేష్ సకల ప్రయత్నం



నర్సింహుల పేట ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్. పట్టపగలే బొజ్జన్నపేటలో దొంగల బీభత్సం, క్లోజ్ టీం ద్వారా దొంగల ఆసికి తెలుసుకోవడం కొరకు ఎస్సై మాలోత్ సురేష్ సకల ప్రయత్నం. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో పట్టపగలే మెరుగు నర్సయ్య అనే వ్యక్తి ఉదయాన్నే 10 గంటల సమయంలో ఆయన వ్యవసాయ భూమిలో మిరప చేను తెంపియడం కొరకు వెళ్లగా సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఇంటికి వచ్చి న అతను ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టింది గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువ పగలగొట్టి ఉండడంతో గమనించిన ఆయన బర్దపరుచుకున్న 48 తులాల రెండు జాతుల వెండి గొలుసులు, బంగారు ఆభరణాలు పావు తక్కువ తులం కమ్మలు, ముక్కు పుల్ల, 28 వేల రూపాయలు నగదు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను పనుల కోసం వెళ్లడం గమనించిన వ్యక్తులే ఈ ఘాతకానికి పాల్పడి ఉంటారని స్థానిక హౌస్ ఆఫీసర్ మాలోత్ సురేష్ సమాచారం అందించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎస్ఐ సురేష్ క్లోజ్ టీం తో దర్యాప్తు చేయించారు. నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



కొత్తగూడ, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చిన్నాల మురళీకృష్ణ కుటుంబ కలహాలతో పురుగుల మందు త్రాగడంతో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే మురళి కృష్ణకు 11 నెలల క్రితం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం చిలకమ్మ నగర్ గ్రామానికి చెందిన శ్రావణితో వివాహంజరిగింది.భార్యాభర్తలు బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్లారు. ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు. పురుగుల మందు త్రాగడంతో గమనించిన బంధువులు నర్సంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన%ఎ%బండారి భీమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ఆర్థిక అప్పుల బాధతో మృతి చెందిన రైతు అరికాంతపు రాజు ఇంటికి వెళ్లి, పరామర్శించి, వారి యొక్క పరిస్థితిని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కు వివరించి, బిఆర్ఎస్ పార్టీ ద్వారా, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందేలా చూస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి జోరుకసదయ్య , ముదుపు రవీందర్, గుడిమల్ల రమేష్, చెక్క శ్రీధర్, రంపి స రాజేందర్ , దేవునూరి కుమారస్వామినాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంకురార్పణ పూజాకార్యక్రమంతో ప్రారంభమైన కురవి మహా జాతర



కురవి పిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య):కురవి వీరభద్రస్వామి మహాజాతర మంగళవారం రాత్రి అంకురార్పణ పూజా కార్యక్రమంతో మొదలైంది. ఆలయ అర్చకులు పాలవెల్లి మూకుళ్లలో అంకురాలు నాటి, దేవతల ఆహ్వానానికి గుర్తుగా ధ్వజారోహణ గావించారు. వీరభద్రుని కళ్యాణ మహోత్సవం ప్రారంభానికి ఇదే నిదర్శనం. అనంతరం గణపతి, మండపపూజ, అగ్నిప్రతిష్టాపన, అంకురారోపణ, అంకురార్పణ పూజా కార్యక్రమాలను అర్చకులు అర్చకులు నిర్వహించారు. కిరణ్‌శర్మ, శివశర్మ, రామన్న, పుణ్యమూర్తి, విజయ్, అనిల్, రమేష్‌లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంకురార్పణ పూజాకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ఈవో సత్యనారాయణ ఎం పి డి ఓ వీరబాబు, ఎం ఆర్ ఓ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మృదువైన జుట్టు కోసం పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె

వరంగల్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ , మృదువైన మరియు పోషకమైన జుట్టు కోసం ఈ డై హెయిర్ మాస్క్‌తో వేసవి వేడిని అధిగమించండి! వేసవి కాలం సమీపిస్తోంది, దానితో పాటు మండే వేడిని కూడా తీసుకువస్తుంది, ఇది మీ జుట్టు నుండి తేమను తీసివేస్తుంది, దానితో జుట్టు పొడిగా, నిస్తేజంగా మరియు నిర్వహణ కష్టతరంగా మారుస్తుంది. ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా మరియు హైడ్రేట్ గా ఉంచడానికి, సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. తేమను లాక్ చేయడానికి, జుట్టును దృఢమైనదిగా చేయడానికి మరియు వేసవి నష్టం నుండి జుట్టును రక్షించడానికి కలబంద మరియు కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయిక.

మీరు ఈ ప్రయోజనాలను పొందడానికి సులువైన ఇంకా ప్రభావవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుంది. అలోవెరా మరియు కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుంది, ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్నితంగా మరియు మృదువుగా చేస్తుంది.




డై నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెల్‌ను కలపండి. దీన్ని కుదుళ్ల నుండి కొనల వరకు సమానంగా అప్లై చేసి, సున్నితంగా మసాజ్ చేయండి. సుమారు 30 నిమిషాలు అలాగే ఉంచనా తర్వాత తేలికపాటి షాంపూతో కడిగేయండి. వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను పునరుద్ధరించడానికి, జుట్టు నిస్తేజతను నియంత్రించడానికి మరియు జుట్టును మృదువుగా మరియు పోషకమైనదిగా చేయడానికి తోడ్పడుతుంది.

మీరు డై హెయిర్ మాస్క్ తయారు చేయాలని ఎంచుకున్నా లేదా ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నా, అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క మంచితనం మీ జుట్టు పోషణతో నిండి ఉండేలా మరియు వేసవి అంతా నిర్వహించదగినదిగా ఉండేలా చేస్తుంది. పొడి జుట్టుకు వీడ్కోలు చెప్పండి మరియు మృదువైన, మెరిసే మరియు సులువుగా నిర్వహించదగిన జుట్టును మీ సొంతం చేసుకోండి!

# విద్యార్థులకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదే : జంగా రాఘవరెడ్డి



కాజీపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని సెంట్ ప్రాన్సిస్ అక్షర హై స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ అక్షర స్కూల్ డే సందర్భంగా ఆహ్వానం పలికిన స్కూల్ యజమాన్యం నవీన్ రెడ్డి దంపతులకు, ఎమ్.ఇ.ఓ మనోజ్ కుమార్ కి అదేవిధంగా (వడుప్పు) ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అధ్యక్షులు వర్ధమాన జనార్ధన్ కి ఇక్కడికి విచ్చేసిన పిల్లల తల్లిదండ్రులకు మరియు పిల్లలకు ఉపాధ్యాయులకు అందరికీ స్కూల్ డే సందర్భంగా శుభాకాంక్షలు. పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అభ్యసిస్తుంటారు. కానీ, పిల్లల అలవాట్లను నేర్పించేది కచ్చితంగా తల్లిదండ్రులే అవుతారు. ఒక విద్యార్థి మంచి అలవాట్లు నేర్చుకోవాలి అన్న, చెడు మార్గాన వెళ్లాలన్న దానికి ప్రధాన కారణం తల్లిదండ్రులే అవుతారు. తల్లిదండ్రుల విద్యార్థులకు చేతులెత్తి చెప్తున్నాను. పిల్లలకు మాత్రం (చరవాణి) సెల్ ఫోన్ కు బానిసలుగా చేయకండి. ఇది తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుంది. ఏ పిల్లలు నాకు సెల్ఫోన్ కావాలని అడగరు వాళ్లు పుట్టినప్పటి నుండే తల్లిదండ్రులు కావాలనే వాళ్లను సెల్ ఫోన్ బాధ్యులను చేస్తున్నారు. ఇది వారి ఆరోగ్యం మీద తీవ్రమైన ఒత్తిడిని చూపిస్తుంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో విపరీతంగా పెరిగిపోయిన కంట జబ్బులకు ప్రధాన కారణం సెల్ఫోన్ అని కచ్చితంగా చెప్పొచ్చు. ఇకపోతే ఎనిమిదో తరగతి నుండి మొదలుకొని ఆడపిల్లల తల్లిదండ్రులు వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని చదువు పట్ల ఆసక్తిని పెంచే విధంగా మలచుకోవాలని జంగా రాఘవరెడ్డి అన్నారు. సెంట్ ఫ్రాన్సిస్ అక్షర ఉన్నత పాఠశాలను స్థాపించిన నవీన్ రెడ్డి-అనిత దంపతులు గత 20 సంవత్సరాల నుండి ఈ పాఠశాలను విజయవంతంగా నడిపిస్తూ ఎంతోమంది మేధావులను తయారుచేసిన అక్షర పాఠశాల ఇంకా, ఎంతో మంది ఉన్నతమైన విద్యార్థులను రానున్న రోజుల్లో తీర్చిదిద్దాలని కోరుకుంటున్నాను. ఉపాధ్యాయ వృత్తి అనేది విరమణ లేనటువంటి వృత్తి. ఎందుకంటే ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే పదవి విరమణ ఉంటుంది. మళ్లీ వాళ్లు పాఠాలు చెబుతూనే ఉంటారు. అటువంటి ఉన్నతమైన వృత్తిలో ఉన్న నవీన్ రెడ్డి మునుముందు ఇలాంటి వార్షికోత్సవాలు చాలా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలంగాణ ఆల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.

# పోలీస్ నిఘా నేత్రాల్లో కురవి జాతర





## మహా శివరాత్రి జాతరకు భారీ బందోబస్తు. జాతర నిర్వహణ పై సమీక్ష సమావేశం.

కురవి పిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య):మహా శివరాత్రి జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తొర్రూరు డి ఎస్ పి కె. కృష్ణకుమార్ తెలిపారు.

కురవి మండల కేంద్రం లో జాతర నిర్వహణ పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.కురవి వీరభద్రస్వామి జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకు బందోబస్త్ వచ్చిన సిబ్బందికి, అధికారులకు భక్తులకు దర్శనం, కళ్యాణం, పార్కింగ్ ప్రాంతాలలో అనుసరించు వ్యూహాలపై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా డి ఎస్ పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ జాతర లో ముగ్గురు డి ఎస్ పి లు, 11 మంది సి ఐ లు, 28 ఎస్సైలు 200 మంది సిబ్బంది బందోబస్త్ నిర్వహిస్తారని తెలిపారు.వీరితో పాటు షీ టీమ్స్, దొంగతనాలు జరగకుండా క్రైమ్ పార్టీ లు విధులు నిర్వహిస్తారని తెలిపారు ముఖ్యమైన కూడల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డి ఎస్ పి జి మోహన్,రూరల్ సి ఐ సర్వయ్య, సి ఐ రాజేష్, సి ఐ రవి, సి ఐ దేవేందర్ లు, ఎస్సైలు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**- పోలింగ్ సిబ్బంది కి సౌకర్యాల ఏర్పాట్లు పూర్తి**

**- ఎంపీడీవో గుండె బాబు**





కమలాపూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య :- ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు సీఐ హరికృష్ణ తో కలిసి కమలాపూర్ లో ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందితోపాటు ఓటర్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శిని కోరారు. ఎండలు మండిపోతున్నా తరుణంలో పోలింగ్ కేంద్రాల వద్ద తాగు నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఇచ్చే ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థుల చదువు వారి నైపుణ్యాన్ని పరీక్షించారు.

## కరెంటు కోతలు.. రైతులకు కష్టాలు...?



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్లపల్లి మండలంలో కరెంటు కోతలతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు . మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో దాదాపు 18 గంటల కరెంటు ఇచ్చిన సమయంలో పంట పొలాలకు సాగునీరు అంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేదన్నారు. ఇప్పుడు మాత్రం దాదాపు పది గంటలు మాత్రమే కరెంటు ఇవ్వడంతో సరియైన సాగునీరు అందక పంటలు ఎండుతుండడంతో పాటు తరచూ కోతలు పెడుతుండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని,రాత్రి వేళల్లో కరెంటు వస్తుందని పంట పొలాల వద్దకు రైతులకు నిరాశతో పాటు నిద్రలేకుండా కరెంటు కోసం ఎప్పుడు వస్తుందో అంటూ ఎదురుచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గతంలో మాదిరిగానే రాత్రి పది నుండి తెల్లవార్లు సాయంత్రం నాలుగు గంటల వరకు దాదాపు ఏకకాలంలో 18 గంటల కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మరియు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇటీవల మరణించిన ఏర్పుల మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చల్ల మధు.

నర్సింహులపేట ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్. ఇటీవల మరణించిన ఏర్పుల మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు చల్ల మధు మండలం కౌసల్యదేవిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏర్పుల మల్లేష్ కుటుంబానికి కౌసల్యదేవిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చల్ల మధు ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు 50.కేజీల బియ్యం, వంట నూనె మల్లేష్ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నంగి నరేష్, గండి వెంకన్న, మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ , కొత్త మధు,ఏర్పుల ప్రశాంత్,ఇసంపల్లి మహేష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# "తుడుందెబ్బ"రాష్ట్ర మహా సభల విజయవంతం కై చలో జోడెన్ ఘాట్."





### తుడుందెబ్బ" పిలుపు

కొత్తగూడ ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య)ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుందెబ్బ " రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 7,8,9.తేదీలలో గోండ్ వీరుడు ఆదివాసీల ఆశాజ్యోతి అడవిబిడ్డల విముక్తి కోసం ఆదివాసీలకు జల్!జంగల్!!జమీన్!!!ల పై సర్వ అధికారం కావాలని పోరాడి అశువులు బాసినఅమరుడు "కొమురం భీమ్" యుద్ధ భూమి అయిన ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం,జోడెన్ ఘాట్ లో రాష్ట్ర మహా సభలను మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈ రాష్ట్ర మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన జిల్లా క్యాడర్ తో పాటు రాష్ట్ర నాయకత్వం 500మంది హాజరౌతున్నారని ఈ మహా సభ లలో ఆదివాసీల అస్తిత్వం,రాజ్యాంగం లోని ఆదివాసీల హక్కులు,చట్టాలు,విధ్వంసం అవుతున్న ఆదివాసీల జీవన విధానం,భూముల పరాయికర్ణ,బూర్జువ రాజకీయ పార్టీలు,ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల అనుసరిస్తున్న ద్వందా విధానాల పై పోరాట కార్యాచరణ అనే అంశాల పైన మహా సభల లో కార్యాచరణ ఉంటుందని ఈ మహా సభలకు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ప్రొపెసర్ ఎం ఎల్ సి కోదండరాం,ప్రొపెసర్ కాశీమ్,అడ్వకేట్ త్రినాధరావు లు పాల్గొని ప్రసంగం చేస్తారని ఈ రాష్ట్ర మహా సభలలో ఆదివాసీ తెగల వారి సాంస్కృతికకళారుపాలు ఉంటాయని రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్,జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు అలెం జంపయ్య, సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,సచిడం రమేష్,అలెం సతీష్,పెనుక సారయ్య,చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి



### బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

తొర్రూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో తొర్రూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. మంగళవారం ఈసందర్బంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డీఎల పేరుతో, పీఆర్సీ, జీవోల పేరుతో ఉపాధ్యాయ అధ్యాపక వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు, నిరుద్యోగ బృతి ఇస్తామని హామీ ఇచ్చి పదిహేను నెలలు పూర్తయినా ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని రేపు జరుగబోయే శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ పల్లె కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ , జిల్లా నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు గడల శేఖర్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్,కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.